నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప




- భారీ తాగునీటి పథకాలకు రూపకల్పన
- సాగునీటి ప్రాజెక్టుల నుంచి 158 టీఎంసీల నీటి వినియోగం
- జిల్లా వ్యాప్తంగా 1,378 గ్రామాలకు తాగునీరు సరఫరా
- త్వరలో ప్రభుత్వానికి పూర్తిస్థాయి డీపీఆర్

## రూ.4500 కోట్లతో..
# వాటర్ గ్రిడ్



**కడప బ్యూరో - మేజర్ న్యూస్**

జిల్లాలో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఉన్న వనరులను వినియోగించుకుని సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులేస్తోంది. ఆ మేరకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక సర్వే నిర్వహించి ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఆ మేరకు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులను వినియోగించుకొని తాగునీటి సమస్యకు చెక్ పెట్టాలని జిల్లా యంత్రాంగం భావిస్తోంది. జల్‌జీవన్ పథకం కింద కొత్తగా 8 బృహత్తర తాగునీటి పథకాలకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. 1,378 గ్రామాలకు తాగునీరు అందించేందుకు రూ.1500 కోట్ల అవసరమవుతాయని మొదట ప్రాధమిక ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించారు. వీటిని పరిశీలించి పూర్తిస్థాయి డీపీఆర్‌ను సిద్ధం చేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే దీని విలువ సుమారు రూ.4500 కోట్ల వరకు ఉండవచ్చని తెలుస్తోంది. ఈ నివేదికను ఈనెల చివరలోపు ప్రభుత్వానికి పంపాలని అధికారులు భావిస్తున్నారు.

2లో



## ఇసుక పంపిణీ
# సజావుగా సాగాలి




**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :**
లరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలులో ఇసుక బుకింగ్, సరఫరా, ఇసుక లభ్యత వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లతో కలసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ (డిఎల్ఎస్సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధా నంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పారదర్శకంగా పంపిణీ జరగాలన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఇసుక రీచుల వద్ద ఎంత క్వాంటిటీ బుక్ చేసుకుంటున్నారు. ఎంత నిల్వ ఉంటుంది రోజువారి డేటాను రికార్డును తప్పనిసరిగానిర్వహించాలన్నారు. పర్యవేక్షణ, జవాబుదారీతనాన్ని బలోపేతం చేయడానికి విఆర్వోలు, మిగతా 3పేజీలో

## హిందూ ఆలయాల పరిరక్షణకై భారీ ర్యాలీ
..వార్త 5పేజీలో

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం
..వార్త 8పేజీలో

## ప్రజల భాగస్వామ్యముతో ప్రకృతి వ్యవసాయ
5లో



## అధికారులు సత్వరమే..
# స్పందించాలి

**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**కడప ప్రతినిధి - మేజర్ న్యూస్**

ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి.. నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం సభాభవన్ లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) లో జేసీ అదితిసింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు లతో కలిసి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కార నివేదికలు పంపాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి అందిన విజ్ఞప్తులలో కొన్ని పరిశీలిస్తే వీ.ఎన్. పల్లె మండలం ఊటుకురు గ్రామం నుండి ఎర్ర గోవిందుల లక్ష్మీదేవి జియన్ఎస్ఎస్ కుడి కాలువ నిర్మాణంలో భాగంగా భూమి కోల్పోయిన తమకు

## అలరించిన బండ లాగుడు
# పోటీలు



5లో

## సత్వరం స్పందించి..
# న్యాయం చేయాలి

**జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్**



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫ రెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి, వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్క రించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వా లని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్ర మంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. ప్రకాష్ బాబు, డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం పాల్గొన్నారు.

# ఉచిత పశువైద్య శిబిరం



**మైదుకూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు పశువైద్య కళాశాల ఫైనలియర్ స్టూడెంట్స్ ఇంటర్ షిప్‌లో భాగంగా ఉచిత పశువైద్య శిబిరమును వనిపెంట గ్రామం మైదుకూరు మండలంలో 4 వ రోజు ఎన్‌ఎస్‌ఎస్ స్పెషల్ క్యాంపును నిర్వహించామని ఎన్‌ఎస్‌ఎస్ అధికారి, డాక్టర్ ఇందిర పేర్కొన్నారు. ఈ శిబిరంలో మొత్తము 220 పశువులకు చికిత్స చేశారు . ఇందులో గర్భకోశ వ్యాధుల చికిత్స , విత్తులు నొక్కుట, శస్త్ర చికిత్స , చూడి నిర్ధారణ పరీక్షలు, ఎదసూదులు వేశారు. సాధారణ జబ్బులకు వైద్యం చేశారు. జీవాలకు నట్టల నివారణ మందులు తగించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు డాక్టర్ ఇందిర, డాక్టర్ వాణి అధ్యాపకులు రేవతి, పృథ్వీధర్ రెడ్డి, సుమిరన్, రాజ దీపిక, అంజలి మరియు పశువైద్య అధికారి డాక్టర్ సుధాకర్, జెవిఓ యశోద, ఎహెచ్‌ఎ మీరావలి,మీరా కుమారి, లావణ్య , అటెండర్ టి.సి. సుబ్బారాయుడు సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ఓ పుణ్యకార్యం

### జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి



**కడప మేజర్‌న్యూస్:** జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం యువ అధికారి శ్రీ మణికంఠ బదిలీ సందర్భంగా కడప స్థానిక బాలాజీ నగర్ రోడ్ నెంబర్ 13 నందు ఘనంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ఈ వేసవి కాలంలో రక్త నిల్వలు చాలా తక్కువ ఉంటాయని దీని గుర్తుంచుకొని యువతీ యువకులు రక్తదానంకై ఉక్కు పాదం మోపాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వేర్ సేవ సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ మణికంఠ జిల్లాలో యువజన అభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకుంటూ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని ఆయన చేసిన సేవలు స్థిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శూలం లక్ష్మీదేవి, జూటూరు విజయ్, ఈశ్వరయ్య, సంస్థ సభ్యులు కాశి, ఆశిక్, రోహిత్ ఎన్వైకే వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డిఎస్సీ విడుదలపై టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంబరాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల సందర్భంగా సోమవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ లో రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినట్టుగానే, సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన రోజే తొలి సంతకం మెగా డీఎస్సీపై చేసి నేడు 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి ఇచ్చిన మాట తూచా తప్పకుండా అమలు చేసే విజనరీ లీడర్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు బాబు నాయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు బచ్చల ప్రతాప్, తెలుగుయువత మాజీ అధ్యక్షుడు రెడ్డి సుధీర్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కామనూరు రాజేష్, యువత నాయకులు వంశీ, ప్రతాప్, రాజు, ప్రసన్న

# ఇసుక పంపిణీ..సజావుగా సాగాలి

### జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

(మొదటి పేజీ తరువాయి)



విఆర్‌ఏ లను లేదా అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ అధికారులను పర్యవేక్షక ఇన్‌ఛార్జ్‌లుగా నియమించి ఇసుక రవాణాలో క్రమాలు జరగకుండా చూడాలన్నారు. ద్వారా నిర్ణయించబడిన నిర్వహణ ఖర్చులు సప్లై పాయింట్ల వద్ద బ్యానర్‌పై ఖచ్చితంగా ప్రదర్శించాల న్నారు. ఆపరేటింగ్ ఏజెన్సీ యొక్క బ్యాంక్ ఖాతాలలోకి మాత్రమే డిజిటల్ చెల్లింపులు వినియోగదారుల ద్వారా జరగాలన్నారు. వర్షాకాల సీజన్ లోపు ఇబ్రహీంపట్నం రీచ్ నుండి లక్ష మెట్రిక్ టన్నుల ఇసుకను స్టాక్ పాయింట్ లో నిల్వ చేసేలా చర్యలు చేపడుతున్నట్లు కమిటీ నిర్ణయించిందన్నారు. జిల్లాలో 6 సెమి మెకనైజ్డ్ ఇసుక రీచుల నిర్వహణకు నోటిఫికేషన్ ఇవ్వాలని, అలాగే.. అదనంగా అందుబాటులో ఉన్న డిసిల్టేషన్ పాయింట్లను గుర్తించాలన్నారు.

**సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..**

అలాగే ప్రతి స్టాక్ పాయింట్ వద్ద సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే ఆర్డీవోలు తమ పరిధిలోని స్టాక్ రీచ్‌లను తనిఖీ చేసి అక్కడి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. ఇసుక పంపిణీ ప్రక్రియ నియమ నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఓబులమ్మ, గనులు భూగర్భ శాఖ డిడి సూర్యచంద్రరావు, రీజినల్ ట్రాన్స్పోర్ట్, పోలీస్ అధికారులు, గ్రౌండ్ వాటర్ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లింగాల మండలం కన్వర్జెన్స్ మీటింగ్ 2025-26 ఖరీఫ్ ప్రణాళిక కార్యక్రమం



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండల కేంద్రంలో వెలుగు కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లింగాల మండల కన్వీనర్ యమ్మనూరి విశ్వనాథరెడ్డి, లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్, మరియు ఏటీఎం వీరాంజనేయులు పాల్గొన్నారు. మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ 2025 - 26 ఖరీఫ్ ప్రణాళిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ప్రకృతి వ్యవసాయం ప్రతి ఒక్కరు కూడా పాటించాలి విచ్చలవిడిగా విపరీతంగా రసాయనాలు విషపూరిత మందులు పంటలపై వాడడం వలన వాటి అవశేషాలు ఆహార రూపంలో మళ్లీ మనమే తీసుకుంటున్నాము వాటి వల్ల ఆరోగ్యాలు దెబ్బ తినడం గాలి వాతావరణం కూడా కలుషితమై పోతున్నది కాబట్టి భావితరాలకు మంచి ఆహారాన్ని ఇవ్వాలని ప్రభుత్వ ఉద్దేశం కాబట్టి ప్రతి ఒక్కరు కూడా పకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన అన్నారు. మండల వ్యవసాయ అధికారి రమేష్ నాయక్ మాట్లాడుతూ ప్రతి రైతు కూడా మట్టి పరీక్ష చేయించుకోవాలని అది రేపటినుండి శాంపుల్ తీసుకోవడం జరుగుతుంది కాబట్టి ప్రతి ఒక్క రైతు కూడా మట్టి పరీక్ష చేయించుకోవాలని క్షేత్ర సాయి వ్యవసాయ సిబ్బంది కూడా ఈ ప్రణాళికలో రైతుల డేటాను ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సహకరించి ప్రతి గ్రామంలో ఉన్న రైతులను పకృతి వ్యవసాయం వైపు మార్పు తీసుకురావాలని అన్నారు. వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రామాంజనేయులు మాట్లాడుతూ సంఘ సభ్యుల యొక్క సమూహాన్ని ఏర్పాటు చేసి కే ఏ పి ప్రణాళిక విధానంలో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అదేవిధంగా ప్రతి ఒక్క సభ్యురాలు కూడా కిచెన్ గార్డెన్ వేసుకోవాలని ఏ లాంటి పురుగుమందులు లేని కూరగాయలు తినాలని ఆయన అన్నారు, మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పంట వ్యవధి కాలం పూర్తయిన తర్వాత కాళీ ఉన్న భూముల్లోనూ మరియు వర్షాధార భూముల్లోనూ సూక్ష్మ జీవుల కర్బన శాతం పెంచడానికి భూమిని జీవం పోయడానికి కోసం పి ఎం డి ఎస్ 25 రకాల విత్తనాలతో భూమిలో విత్తుకొని పూతదశలో భూమిలోకి ఫల్టర్ చేయడం వలన భూమిలో కుళ్ళి భూమికి సారవంతం వస్తుంది. పశువులకు మేతగా కూడా ఉపయోగించుకోవచ్చు వాటి వేర్లు ద్వారా భూమికి కావాల్సిన పోషకాలను అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి, వెలుగు ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి,మండల ఇన్చార్జి జయ నాయక్,ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏఈఓలు, వివో ఏలు, వివిఏలు, ఆదర్శ రైతులు, మండల అధ్యక్షురాలు పాల్గొనడం జరిగింది.

# లింగాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని తహాశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహాశీల్దార్ ఈశ్వరయ్య ప్రజాసమస్యలు పరిష్కరించేలా ఈ వేదికలో స్థానిక ప్రజలు మరియు రైతులు తమ సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను తాసిల్దార్‌కు సమర్పించారు. ముఖ్యంగా రైతులు రెన్యువల్ టైం కాబట్టి వన్ బి, అడంగల్, రుణ మంజూరు వంటి అంశాలపై వినతులు అందజేశారు. విద్యుత్ సర్వీస్ అప్లికేషన్లు, అలాగే వ్యవసాయ భూములకు సంబంధించిన సమస్యలు, సాగునీటి సౌకర్యాలు, వినతులలో భాగంగా, కొంతమంది రైతులు డీకేటీ పట్టా లేని భూములపై రుణాల మంజూరు కోసం అభ్యర్థించారు. అయితే, చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా, తహాశీల్దార్ ఈశ్వరయ్య ఈ అభ్యర్ధనలను నిరాకరించారు. డీకేటీ పట్టా లేని భూములు ప్రభుత్వ ఆస్తిగా పరిగణించబడతాయి.కాబట్టి, వీటిని రుణ హామీగా ఉపయోగించడం నిషేధించబడిందని ఆయన స్పష్టం రైతులకు వివరించారు.అదనంగా, డీకేటీ పట్టా లేకుండా రుణాలు పొందిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని రైతులకు హెచ్చరించారు.

# గ్రామీణ ఎస్సీలకు అనువుగా యూనిట్లు అందించాలి

### ఆర్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు జగన్




**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** కూటమి రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను కేటాయించడం శుభ పరిణామం అయినప్పటికీ గ్రామీణ ప్రాంతాల ఎస్సీలకు అనువుగా యూనిట్లను కేటాయించలేదని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ అన్నారు 2025-26 ఏడాదికి గాను చంద్రన్న స్వయం ఉపాధి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు ఆన్ లైన్ దరఖాస్తులను స్వీకరిస్తున్నారన్నారు అయితే ఈ సబ్సిడీ రుణాలకు సంబంధించిన యూనిట్లు పల్లెల్లో నివసించే ఎస్సీలకు అనువుగా లేవన్నారు ప్యాసింజర్ కారు ట్రక్కులు,సోలార్ ఎనర్జీ బ్యాటరీ చార్జింగ్ యూనిట్ మెడి కల్ షాపు జనరిక్ మెడిసిన్ ల్యాబ్ బ్యూటీ పార్లర్లు తదితర యూనిట్లు వీరికి ఏమాత్రం ఉపయోగపడవు అన్నారు పట్టణాల్లోని వారికే ఈ యూనిట్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు పల్లెల్లో నివాసం ఉండి నిరుద్యోగంతో కూలి పనికి వెళ్లి జీవనం సాగిస్తున్న ఎస్సీలకు అవసరమయ్యే యూనిట్లను ఆన్‌లైన్‌లో పొందుపరచాలన్నారు పశువులు జీవాలు పెంపకం కిరాణా షాపులు గ్రామాల్లో స్వయం ఉపాధి పొందే యూనిట్లతో పాటు ల్యాండ్ పర్చేస్ కింద భూములు ఇప్పించడం వంటి విధానం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అమలు చేయాలన్నారు ఎస్సీలను మరింత అభివృద్ధి చేయడంలో కూటమి రాష్ట్ర ప్రభుత్వం ముందంజలో ఉండాలని విజ్ఞప్తి చేశారు.



# ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్.కె కళాశాల విద్యార్థులకు బహుమతులు

కలసపాడు మేజర్ న్యూస్: 2024-2025 ఇంటర్మీడియట్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం ఫలితాలలో కలసపాడు మండలంలో ఎస్. కె. విద్యాసంస్థల (పి.ఎస్.ఆర్ జూనియర్ కాలేజ్) విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎం.పీ.సీ విభాగం లో వి. లక్ష్మి 470 మార్కులకు గాను 463 మార్కులు సాధించగా, ఎల్.పద్మాంజలి 462 టి. యల్.వైష్ణవి 460 మార్కులు సాధించారు, అలాగే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవ త్సరం ఫలితాల్లో ఎం.పీ.సీ విభాగంలో జి.వైష్ణవి 1000 మార్కులకు గాను 985 మార్కులు, బి.అక్షిత 968 మార్కులు, బై.బీ.సీ విభాగంలో కే.నాగలక్ష్మి 953 మార్కులతో ఉత్తమ ఫలితా లను సాధించిన విద్యార్థులకు కర్ణాటక రాష్ట్ర చిత్రదుర్గ జిల్లా చిత్రదుర్గ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ " ఎన్. కె. మంజునాథ్" విద్యార్థులకు బహుమతులను కళాశాల సీఈఓ షేక్ హెచ్.ఎం ఖాద్రి ద్వారా అందించారు, ఈ సందర్భంలో ఏ.వో పి. వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ వి. శ్రీనివాసులు అధ్యాపక, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



# మహబూబ్ బాషాకి హార్థిక శుభాకాంక్షలు

## తెలుగు పార్టీ మైనార్టీ మహిళలు

పులివెందుల మేజర్ న్యూస్ ఇటీవలే ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీని వీ డి తెలుగుదేశం పార్టీలో చేరినటువంటి షేక్ గౌసియా రాష్ట్ర నామినేటెడ్ హజ్ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన షేక్ మహబూబ్ బాషాని తమ స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువ పూలమాలతో సత్కరించి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహబూబ్ బాష చేతుల మీదుగా కేక్ ని కట్ చేపించి ఒక్కరు ఒకరికొకరు స్వీట్స్ అందించు కున్నారు ఈ కార్యక్రమంలో రమీజా, పీరమ్మ, లక్ష్మీదేవి, సమద్, బాబా, ఖాళీద్, మస్తాన్ పాల్గొన్నారు.

# భక్తుల కోరికల తీర్చే కొంగు బంగారం

## -హజరత్ సయ్యద్ షా గూడు మస్తాన్ వలి స్వామి
## -24 నుంచి గూడు మస్తాన్వలి స్వామి ఉరుసు ఉత్సవాలు



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు పట్టణ నడిబొడ్డులో కొలువై కుల మతాలక తీతంగా భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న హజరత్ సయ్యద్ షా గూడు మస్తాన్వలి స్వామి దర్గా ఉరుసు ఉత్సవాలు ఈనెల 24వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయని దర్గా కమిటీ అధ్యక్షులు కౌన్సిలర్ ముల్లా జానీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 24వ తేదీ నిషాన్, 25వ తేదీ గంధోత్స వం, 26వ తేదీ ఉరుసు మహో త్సవం, 27వ తేదీ జియారత్ కార్యక్రమంతో గూడు మస్తాన్వలి స్వామి ఉత్సవాలు ముగుస్తాయని ఆయన తెలిపారు. జమ్మలమడుగు పట్టణంలో ఎంతో వైభవోపేతంగా జరిగే గూడు మస్తాన్వలి స్వామి దర్గా ఉత్సవాలలో జమ్మలమడుగు పరిసర ప్రాంతాల ప్రజలే కాకుండా ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొంటారని, భక్తులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్నిరకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఉరుసు ఉత్సవంలో ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా పోలీసులతో ప్రతినిత్యం గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కావున కుల మతాలకు అతీతంగా వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని దర్గా కమిటీ అధ్యక్షులు ముల్లా జానీ కోరారు.

# ప్రజల భాగస్వామ్యముతో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు

## సహాయ వ్యవసాయ సంచాలకులు, నాగరాజు

బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేల్ వ్యవసాయ డివిజన్ పరిధిలోని బద్వేల్ మండల కేంద్రం లోని మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో ప్రజలభాగస్వామ్య ముతోప్రకృతి వ్యవసాయముపై అవగాహన సదస్సును నిర్వహించినట్లుసహాయ వ్యవసాయ సంచాలకులు, నాగరాజు తెలిపారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకులు, మహిళా రైతులు, కే చంద్ర మోహన్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి, ఉపాధి హామీ క్లస్టర్ ఏపీఓ మల్లేశ్వర రెడ్డి, పి. శైలజ ఏపియం, వెలుగు సీసీ లు, గ్రామ సమాఖ్య ప్రతినిధులు, గ్రామ సమాఖ్య సహాయకులు, బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బద్వేల్ వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ చింతల చెరువు, పుట్టాయపల్లి, కొంగల వీడు,రాజుపాలెం, తిప్పన పల్లిలో 10 యూనిట్స్ 10 వివోలలో ప్రకృతి వ్యవసాయము అమలు చేయడం జరుగుతోంది.ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించాలి అని తెలిపారు. పీఎం డీస్ నవధాన్యాలు సాగుతో 365 రోజులు పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు.ప్రతి ఇంటికి న్యూట్రి గార్డెన్స్, హోమ్ కంపోస్టింగ్ అవసరం నవధాన్యాలు కిట్స్, న్యూట్రీ గార్డెన్ కొరకు విత్తనాలు ప్యాకెట్లు గ్రామ సమాఖ్య నుండి ఋణంతో తయారు చేసి లబ్ది దారులకు అమ్మి తిరిగి రుణం చెల్లించాలి అని తెలిపారు. ఘన, ద్రవ జీవామృతం తయారీ,వినియోగం, వివిధ రకాల కషాయాలు ద్రావణాలు గురించి వివరించడం జరిగింది.అలాగే జాతీయ నూనె గింజలు అభివృధి పథకం, జాతీయ ఆహార భద్రత మిషన్ కింద చిరు ధాన్యాలు పప్పు దినుసులు సాగు, విలువ జోడింపు, పంటల సరళి పై అవగాహణ కల్పించడం జరిగింది. రైతుల విశిష్ట గుర్తింపు సంఖ్య, పీఎం కిసాన్ పథకం, ఈ పంట నమోదు,మట్టినమునాల సేకరణ, భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువుల వాడకం,వ్యవసాయ యాంత్రి



కరణ పథకం కింద 50శాతం సబ్సిడీపై వివిధ రకాల వ్యవసాయ పనిముట్లు, సస్య రక్షణ పరికరాలు, ట్రాక్టర్ ఆధారిత పనిముట్లు రైతులకు అందించడం జరుగుతుంది... అవసరమైన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలి. ఖరీఫ్,25 కుత్వరలో 50 శాతం సబ్సిడీ పై పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు (జీలుగ, జనుము, పిల్లి పెసర) పంపిణీ చేయడం జరుగుతుంది. అనంతరం ఉపాధి హామీ క్లస్టర్ ఏపీఓ శ్రీమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుకు ఉపాధి హామీ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుంది అని తెలిపారు. ఫాంపాండ్ ప్రాధాన్యత వివరించటం జరిగింది. 50 శాతం సబ్సిడీపై వివిధ రకాల పురుగు మందులను జాతీయ ఆహార భద్రత మిషన్, నూనె గింజలు అభివృద్ధి పథకం కింద పంపిణీ చేయడం జరిగింది. అలాగే పెరటి తోటల పెంపకం నిమిత్తం కూరగాయలు, ఆకుకూరల విత్తన ప్యాకెట్ లు పంపిణీ చేయడం జరిగింది. అబ్బుసహేబ్ పేటలో గత 5 సంవత్స రాల కు పైగాప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబిస్తున్న అభ్యు దయ, ఆదర్శ రైతు శ్రీ గోగుల రాధాకృష్ణయ్య అనుభవాలను పంచుకోవడం జరిగింది. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.

# హిందూ ఆలయాల పరిరక్షణకై భారీ ర్యాలీ

## ఉద్రిక్త పరిస్థితుల మధ్య సాగిన ర్యాలీ ... భారీగా మొహరించిన పోలీసులు







చెన్నూరు మేజర్ న్యూస్ : హిందూ ఆలయాల పరిరక్షణకై హిందువుల పై చేస్తున్న దాడులను నిరసిస్తూ చెన్నూరులో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ ఉద్రిక్త పరిస్థితులు మధ్య సాగింది.ఉదయం బ్రాహ్మణ వీధిలోని స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు సాగింది.ఈ సందర్భంగా పాత బస్టాండ్ కూడలిలో హైందవ సభ్యులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో హిందువులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. కావున హిందువులకు జరుగుతున్న అన్యాయాలపై ప్రతి ఒక్క హిందువు ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు. హిందువులపై దాడు లు సరికాదన్నారు.హిందూ ఆలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని అదే ఆలయాల అభివృద్ధికి వాడాలన్నారు. అనంతరం ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని హిందువుల ఆలయాల పరిరక్షణ, హిందువుల పై జరుగుతున్న దాడులు తదితర విషయాలు పొందు పరిచిన వినతి పత్రాన్ని తహసీల్దార్ సరస్వతీకి అందించారు. అప్పటి వరకు శాంతియుతంగా జరుగుతున్న ర్యాలీ ఓ ప్రార్థన మందిరం వద్దకు చేరుకోగానే రెండు వర్గాల నడుమ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.ఓ దశలో పరిస్థితి తీవ్రంగా మారడంతో డీఎస్పీ వెంకటేశ్వర్లు,సీఐలు,ఎస్ఐలతో పాటు ప్రత్యేక దళాలు మోహరించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు ఇరువర్గాలతో మాట్లాడి సర్ది చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.ఈ ర్యాలీలో పార్టీలకు అతీతంగా నాయకులు,పెద్ద ఎత్తున హైందవ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

# పండ్ల మొక్కల పెంపకంపై రైతులకు శిక్షణ కార్యక్రమం

వేంపల్లి, మేజర్ న్యూస్: వేంపల్లి రైతు సేవా కేంద్రంలో సుస్థిర వ్యవసాయ కేంద్రం మరియు సేట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో పండ్ల మొక్కల పెంపకం పై ప్రకృతి వ్యవసాయ యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వేంపల్లి, వేముల, చక్రాయపేట మండలాలలో సుస్థిర వ్యవసాయ కేంద్రం ఆధ్వర్యంలో మొక్కలు తీసుకున్న రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. మొక్కలు ఎంపిక, నాటే విధానం గురించి, కొమ్మ కత్తరింపుల గురించి సేట్రీస్ సంస్థ ప్రతినిధి హరుణ్ వివరించారు. పురుగు,తెగుళ్ల నివారణకు, మొక్కల పెరుగుదలకు పాటించవలసిన సేంద్రియ వ్యవసాయ పద్ధతుల గురించి సుస్థిర వ్యవసాయ కేంద్రం పి.ఓ రవితేజ వివరించారు.





మొక్కలలో వేరుకుల్లు నివారణకు ట్రైకోడెర్మ, సుడోమొనాస్ కల్చర్ వాడడం, ఆకుముడత, దోమకు వేప నూనె,కానుగ నూనె స్ప్రే చేయడం, పిండినల్లికి తుమ్మకాయల కషాయం లేక గంజి,ఇంగువ ద్రావణం స్ప్రే చేయాలని ప్రొజెక్టర్ ద్వారా అధికారులు చూపించి వివరించారు . ఈ కార్యక్రమంలో విద్యా సాగర్, భాస్కర్,శివర్జన్ రెడ్డి, అశోక్,ప్రత్యక్ష, జ్యోతి,భవాని, రైతులు హాజరయ్యారు.

# ధరిత్రిని రక్షిద్దాం

## నేడు ప్రపంచ ధరిత్రీ దినోత్సవం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ధరిత్రి దినోత్సవం ఏప్రిల్ 22 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వార్షిక కార్యక్రమం. 1970 లో మొదటి ధరిత్రి దినోత్సవం జరుపుకున్నాం. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్యోద్దేశం.

**చరిత్ర**

పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్యోద్దేశం. మొదట ఐక్యరాజ్యసమితి 1969, మార్చిలో జాన్‌మెక్కల్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత అమెరికా రాజకీయవేత్త గేలార్డ్ నెల్సన్ ప్రారంభించాడు. 1962లో సెనెటర్ నెల్సన్‌కి వచ్చిన ఆలోచనకు ప్రతిరూపమే ఈ ధరిత్రీ దినోత్సవం. తన చుట్టూ ఉన్న వాతావరణం కలుషితమవడం గమనించి అందరికీ ధరిత్రి సంరక్షణ పట్ల అవగాహన కలిగించేందుకు నెల్సన్ ఒక నిర్ణయం తీసుకున్నాడు. తర్వాత ప్రెసిడెంట్ కెన్నెడిని కలసి తన ఆలోచనను వివరించాడు. దీని ప్రకారం ప్రెసిడెంట్ కెన్నెడి అందరికీ ధరిత్రి సంరక్షణ పట్ల అవగాహన కలిగించేందుకు దేశమంతటా పర్యటించాల్సి ఉంటుంది. ఈ ఆలోచన నచ్చి కెన్నెడి పర్యటించేందుకు ఒప్పుకున్నాడు. కాని ప్రెసిడెంట్ కెన్నెడి పర్యటన సఫలీకృతం కాలేదు.



ఎవ్వరూ ఈ సమస్యపై అప్పటి సమాజం పెద్దగా పట్టించు కోలేదు. 1969లో సెనెటర్ నెల్సన్‌కి మరొక ఆలోచన వచ్చింది. మన వాతావరణంలో జరిగే మార్పులనూ వివరిస్తూ మనం ఎంత జాగ్రత్తగా ఉండాలో మన వంతు ఏమి చెయ్యాలో అందరికీ తెలియ చెప్పడానికి ఒక రోజంటూ ఉంటే బాగుంటుందని అను కున్నారు. వెంటనే తన ఆలోచనకు రూపకల్పన చేస్తూ, ఒక వార్తా పత్రిక ద్వారా ప్రజలకూ ఈ ధరిత్రీ దినోత్సవం గూర్చి వివరించారు. 1970 ఏప్రిల్ 22న మొదటి ధరిత్రీ దినోత్సవం జరిగింది. ఆరోజు ఆ దేశంలోని ప్రజలంతా ధరిత్రిని రక్షించుకునేం దుకు తమవంతు కృషి చేస్తామని ప్రమాణాలు చేసారు. ఇలా తొలుత అమెరికాలో ప్రారం భమైన ఈ ఉత్సవం ఆ తర్వాత ప్రపంచవ్యాపిత మైంది. ప్రజలలో మరింత అవగాహన కలిగించేందుకు ఎర్త్ డే నెట్‌వర్క్ ఏర్పడింది.



# ప్రజలకు ప్రాథమిక హక్కులపైన అవగాహన కల్పించడమే ధ్యేయం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీరాముల పేట వీధి వాసవినిలయంలో ఆది వారం సాయంత్రం లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ కడప జిల్లా మహిళా విభాగ లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ సి.వి.జయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రజలకు ప్రాథమిక హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ ఫౌండర్, నేషనల్ చైర్మన్ జి.పి. నరసింహులు మాట్లాడుతూ ఎంతో కాలంగా ప్రజలకు వారి ప్రాథమిక హక్కుల పైన సరి అయిన అవగాహన లేక వారి హక్కులను కాలరాసుకుంటున్నారని, సంస్థ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా హక్కులపై అవగాహన కార్యక్రమములు నిర్వహించి ప్రజలను చైతన్యవం తులను చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ సంస్థ రాయలసీమ విభాగ సభ్యులు జె.శ్రీనివాసులు, ఆర్.రెడ్డి ప్రసన్న, ఆర్.రుసింగప్ప, డి.చౌడేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, కడప జిల్లా, మండల కమిటీ సభ్యులు ఎన్.సి. ఓబులయ్య, కె.ఉదయ్‌భాస్కర్, షేక్‌మున్ని, ఎన్.సుధీర్‌కుమార్, ఏ.అన్వర్ అలీ, పి.నరసింహ, ఆర్.చాంద్ బాషా, బి.అనంత పద్మనాభయ్య, బి.నరసింహులు, సి.పెంచలయ్య, సుమలత, ఎం.రవి కుమార్, షేక్ ఆశిఫ్, ముబారక్, రాధ, సుష్మ పాల్గొన్నారు.

# ఇంటర్న్‌షిప్ సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం

## జెడ్పిహెచ్ఎస్ యర్రగుంట్ల విద్యార్థుల్లో నైపుణ్యాల వికాసం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ విద్యాసంవత్సరంలో దసరా సెలవులను సద్వినియోగం చేసుకుంటూ, జెడ్పిహెచ్ఎస్ బాలుర యర్రగుంట్ల పదవ తరగతి వొకేషనల్ విద్యార్థులకు ప్రత్యేక ఇంటర్న్‌షిప్ ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యర్రగుంట్ల ప్రాంతంలోని ప్రముఖ ఐటీ రంగానికి చెందిన గవర్నమెంట్ ఐటిఐ కళాశాల, మీసేవా సెంటర్లు, ఫోటోగ్రఫీ స్టూడియోలలో నైపుణ్యం కలిగిన టెక్నీషియన్ల శిక్షణ పొందారు. కంప్యూటర్లో ఉండే ఎలక్ట్రానిక్ పరికరాలు సాధారణంగా ఎదురయ్యే సమస్యలు మరియు వాటి పరిష్కార పద్ధతులను విద్యార్థులు ప్రాక్టికల్‌గా నేర్చుకున్నారు. సమస్యల పరిష్కారం వంటి అనుభవాల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది. మొత్తం 12 రోజుల పాటు ఈ శిక్షణ కొనసాగింది. 12 రోజులు ఇంటర్న్‌షిప్ విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రామాంజనేయ రెడ్డి గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద్ చేతులమీదుగా సోమవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ–"ఇంటర్న్‌షిప్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని, విద్యలోని ప్రాక్టికల్ అర్థాన్ని వారికి చూపించి, భవిష్యత్తుపై స్పష్టతను" అందించిందని అన్నారు. ఈ శిక్షణకు మార్గనిర్దేశకులైన ట్రైనర్లు చంద్ర ఓబుల్ రెడ్డి మరియు జనార్ధన్ మాట్లాడుతూ – "ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాల పట్ల ఆసక్తిని పెంచుతాయి. వారిలోని ప్రతిభను వెలికి తీసి, భవిష్యత్తు కెరీర్‌కు బలమైన పునాది వేస్తాయి" అని అభిప్రాయపడ్డారు. విద్యార్థినీ విద్యార్థులు తమ అనుభవాలను షేర్ చేస్తూ – "ఈ ఇంటర్న్‌షిప్ మాకు కొత్త ఆత్మస్థైర్యాన్ని ఇచ్చింది. పై చదువుల పట్ల ఆసక్తి కలిగించింది. ఉద్యోగం పట్ల భయం పోయి, జీవితాన్ని స్వయం ఆధారంగా నడిపించే ధైర్యం కలిగింది" అని తెలిపారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాల కరపత్రాలు విడుదల



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ శ్రీకృష్ణదేవరాయ బలిజ కాపు తెలగా ఒంటరి అన్నదాన సంఘం నందు సోమవారం శ్రీ బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ శ్రీకృష్ణదేవరాయ మాసపత్రిక ఆవిష్కరించిన బలిజ సంఘం నాయకులు. ఈ కార్య క్రమంలో బలిజ సంఘం అధ్యక్షులు శ్రీరాములు, ఉపాధ్యక్షులు భవిష్యత్తు అద్యక్షులు అశోక్ రాయల్, కార్యదర్శి రచయిత బొల్లు రామమోహన్, రంగనాయకులు, సుబ్బరాయుడు (మల్లె పువ్వు) రామ్మోహన్, శగినేని రమణయ్య(మల్లేపల్లి) ఆకుల కొండయ్య, గణితం గురయ్య, వెంకటసుబ్బయ్య, దరివిశెట్టి రమణయ్య, ఆకుల శివ పాల్గొన్నారు.



# ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ పై అవగాహన కార్యక్రమం

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల మండల సమాఖ్య కార్యాలయం నందు మండలంలోని వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది మహిళా సంఘ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం అగ్రికల్చర్ ఏడి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ప్రధాన పంటకు ముందు నవధాన్య సాగు చేయాలని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించి, వ్యవసాయ ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. కేఏపిలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేశారు. అలాగే ఏటీఎం నాయుడు మాట్లాడుతూ ఈ సంవత్సరం మహిళా సంఘాల సమన్వయంతో ప్రకృతి వ్యవసాయం చేపిం చాలని మహిళా సభ్యులకు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ వర హరికుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ముస్లింల పట్ల చిత్తశుద్ధి ఉండేది వైయస్ కుటుంబానికే

## బీటెక్ రవి వాక్యాలను ఖండించిన మైనారిటీ సోదరులు




పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బీటెక్ రవికి అవాస్తవాలు మాట్లాడటం అలవాటుగా మారిందని పులివెందుల ముస్లిం మైనార్టీ సోదరులు ఓ తూరురసూల్, నూరుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ ఖాదర్, పేర్కొన్నారు. సోమవారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూదేశంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా వక్ఫ్ బిల్లును ఆమోదించిన విషయం ప్రజలందరికీ తెలిసిందే అన్నారు. వక్ఫ్ బిల్లుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పూర్తిగా మద్దతు పలికిన విషయం రాష్ట్రంలోని ప్రతి ముస్లిం సోదరులు గమనించారు అన్నారు. పులివెందులలో కూడా ముస్లిం సోదరులకు వైయస్ కుటుంబం ఎంత అండగా ఉందో తెలిసి కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ పార్టీకి చెందిన ముస్లిం సోదరులు మా నాయకులను విమర్శించడం ఎంతవరకు సబబు అన్నారు.పులివెందులలోని ముస్లిం సోదరులకు ఈద్గా కోసం కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సొంత నిధులు వెచ్చించి ఈద్గా నిర్మించిన విషయం తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ పార్టీలోని ముస్లిం సోదరులు మరిచారా అని వారు గుర్తు చేశారు. పులివెందుల అభివృద్ధిలో భాగంగా పట్టణంలోని ప్రతి మసీదును గత ప్రభుత్వంలోని వైఎస్ కుటుంబ సభ్యులు అభివృద్ధి చేసిన విషయం మీ కళ్ళకు కనిపించలేదా అని వారు ప్రశ్నించారు. కరోనా వంటి క్లిష్ట సమయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏ రోజైనా పులివెందుల పట్టణంలో కనిపించారా అని వారు ప్రశ్నించారు. కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా వైఎస్ కుటుంబ సభ్యులు పులివెందుల ప్రజల కోసం నిత్యవసర వస్తువులు, క్వారంటైన్లు ఏర్పాటు చేసిన విషయం మీకు గుర్తుకు లేదా అన్నారు. కేవలం ఎల్లో మీడియాని అడ్డుపెట్టుకొని బురద చల్లడమే తెలుగుదేశం పార్టీ నాయకులు పనిగా పెట్టుకున్నారు అన్నారు. అంతేకానీ ప్రజలకు సేవ చేయడంలో పోటీ పడితే బాగుంటుంది అన్నారు. మా మైనారిటీ నాయకుడు ఇస్మాయిల్ అన్న కుటుంబానికి వైఎస్ కుటుంబం ఎంత అండగా ఉందో ఆ కుటుంబానికి తెలుసు అన్నారు. ఆయన అంత్యక్రియలకు వైయస్ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది మీకు తెలియదా అన్నారు. మీ అబద్ధాల రాజకీయాలకు, గ్లోబల్ ప్రచారాలకు ఇప్పటికైనా మార్పు తెచ్చుకొని ప్రజలు గౌరవించే విధంగా రాజకీయాలు చేస్తే బాగుంటుంది అని వారు హితవు పలికారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది

### తహసీల్దార్ శోభన్ బాబు

యర్రగుంట్ల మేజర్ న్యూస మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరుట కొరకు విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలో వసతులపై ప్రభుత్వ పాఠశాలలో చేరికపై విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ మండల తహసిల్దార్ శోభన్ బాబు సోమవారం తన కార్యాలయం నందు కరపత్రాలను విడుదల చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల భవిష్యత్తుకు మంచి పునాదులు వేయబడతాయని అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు ఉంటారని, పిల్లలకు ఒత్తిడి లేని నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల లో లభిస్తుందన్నారు. ప్రభుత్వం కూడా విద్య వ్యవస్థకు అధిక ప్రాధాన్యతను కల్పించిందని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా ఆంగ్ల మాధ్యమంలోనే విద్యాబోధన జరుగుతుందని, స్నేహపూరిత వాతావరణంలో నైతిక విలువలతో కూడిన సృజనాత్మక విద్యాబోధన ఉందని మండలంలో 12 మోడల్ ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పాఠశాలలో ప్రతి ఒక్క తరగతికి ఒక్క ఉపాధ్యాయులు ఉంటారని పాఠశాలల్లో ఆధునిక వసతులతో కూడిన సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని స్మార్ట్ టీవీలు ఐఎఫ్పి పానెల్ బోర్డులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా విద్యార్థులకు టెక్నాలజీతో కూడినటువంటి విద్యను అందించడం మరింత సులభంగా మారుతుందని ఇందుకోసం, వేలకు వేలు ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళవలసిన అవసరం లేదని ఆయన తెలియజేశారు.

## నిరుద్యోగులకు చంద్రన్న వరం

### డీఎస్సీ ప్రకటన పట్ల సర్వత్రా హర్షం

### టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్

కడప రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రమాణ స్వీకారంలో డీఎస్సీ ప్రకటనపై తొలి సంతకం చేసి, 10 నెలల్లో అమల్లోకి తెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబులు అభినందనీయులని, ప్రకటన నిరుద్యోగులకు వరమని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ పేర్కొన్నారు. హరిటవర్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల జగన్ రాక్షస పాలనలో ఒక్క డీఎస్సీ కూడా విడుదల చేయక నిరుద్యోగులను మోసం చేసి, రోడ్లమీద పడేశారని ఆయన గుర్తు చేశారు. డీఎస్సీ వల్ల ఉపయోగం ఏమిటని హేళనగా వైసీపీ నాయకులు మాట్లాడారని చెప్పారు. ఎస్సీ వర్గీకరణకు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వ్యాప్తంగా 16,437 ఉపాధ్యాయ ఉద్యోగ నియామకానికి శ్రీకారం ప్రభుత్వం చుట్టిందన్నారు. యువత, నిరుద్యోగులలో డీఎస్సీ ప్రకటన



కొత్త ఉత్సాహాన్ని నింపనున్నదని, ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాల కల్పనపై పరిపూర్ణ విశ్వాసాన్ని కలిగిస్తున్నాడని చెప్పారు. వైసిపి నాయకుల మోసపూరితమైన మాటలు యువత, నిరు ద్యోగులు నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. నిరుద్యోగ యువత చంద్రబాబు, లోకేష్ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో గంధం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## కలసపాడు ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సబ్ ఇన్‌స్పెక్టర్ తిమోతి

కలసపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన కలస పాడు పోలీస్ స్టేషన్ నందు సోమవారం యస్ఐ తిమోతి భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీపీపి కలమల పోలీసుస్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై కలసపాడు నందు బాధ్యతలు చేపట్టడమైనది. ఈ సందర్భంగా కలసపాడు నూతన ఎస్ఐ తిమోతి మాట్లాడుతూ మండలం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గట్టి భద్రతా చర్యలు చేపట్ట డం జరుగు తుందని అలాగే మట్కా జూదం, బెట్టింగులకు పాల్పడే వారిపై గట్టి చర్యలు తీసుకొని



పేద ప్రజలకు అండగా ఉంటూ మండలంలో ప్రజల శ్రేయస్సు కొరకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటు రక్షణ కల్పించి ఎలాంటి అవాంఛ నియ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గట్టి చర్యలు తీసుకోవాలనేదే, నా ఆశయం అని ఆయన పేర్కొన్నారు. కలసపాడు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఎస్ఐ ఘన మద్దిలేటి బదిలీ,పై కడప లోని తొండూరు, పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వెళ్ళిన విషయం తెలిసిందే మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు గట్టి భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్ఐ తిమోతి తెలిపారు

## భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి

వేముల మేజర్ న్యూస్: వేముల మండలంలోని ప్రతి రైతు తప్పకుండా భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి అని వేముల మండల వ్యవసాయ అధికారి వి.చెన్నారెడ్డి కోరారు. సోమవారం ఉదయం వేముల మండలంలోని స్థానిక కొత్తపల్లి నందు మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి ఆధ్వర్యం లో కొత్తపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని పరిశీలించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సంద ర్భంగా మండల వ్యవసాయ అధికారి వి. చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తమ పొలాలు ఖాళీగా ఉన్నచో భూసార పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. 2025-26 సీజన్ కు గాను వేముల మండలం మొత్తానికి 528 మట్టి నమూనాలు సేకరించాలని ఉన్నతాధికా రులు లక్ష్యం నిర్దేశించారు అని తెలిపారు. ఒక్కొక్క రైతు సేవ కేంద్రం పరిధిలో దాదాపు 60 మట్టి నమూ నాలు సేకరించాలని తెలిపారు. రైతులు తమ పొలాల్లో మట్టి నమూనాలను సేకరించి, తమ పొలాల్లో నత్రజని, భాస్వరము, పోటాస్ వంటి పోషకాల లభ్యత, ఉదజని సూచిక, లవణ సాంద్రత, సేంద్రీయ కర్బణము మొదలగు పోషకాలు ఎంత పరిమాణంలో ఉన్నాయి అనే విష యాన్ని తెలుసుకోవచ్చని తెలిపారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకొని పంటలు సాగు చేసినట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని రైతులకు తెలిపారు రైతులు స్వచ్ఛందంగా వచ్చి రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి భూసార పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ భాస్కర్ రైతులు పాల్గొన్నారు



## ఉచిత పశువైద్య శిబిరం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: గోపవరం పశువైద్య కళాశాల ఫైనలియర్ స్టూడెంట్స్ ఇంటర్న్ షిప్ లో భాగంగా ఉచిత పశువైద్య శిభిరాన్ని సోమవారం మైదుకూరు మండలంలో వనిపెంట గ్రామంలో 4 వ రోజు ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపులో భాగంగా నిర్వహించారు. మొత్తం 220 పశువులకు చికిత్స చేశారు. ఇందులో గర్భకోశ వ్యాధుల చికిత్స, విత్తులు నొక్కుట, శస్త్ర చికిత్స, చూడి నిర్ధారణ పరీక్షలు, ఎద సూదులు వేశారు. సాధారణ జబ్బులకు వైద్యం చేశారు. జీవాలకు నట్టల నివారణ మందులు తగించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్-ఎస్ అధికారులు డాక్టర్ ఇందిర, డాక్టర్ వాణి అధ్యాపకులు రేవతి, పృద్విధర్ రెడ్డి, సుమిరన్, రాజ దీపిక, అంజలి మరియు పశువైద్య అధికారి డాక్టర్ సుధాకర్, జేవిఓ యశోద, ఏహెచ్ఏ మీరావలి, మీరా కుమారి, లావణ్య, అటెండర్ ట సుబ్బారాయుడు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## రాత్రి వేళల్లో పులివెందుల చీకటిమయమేనా?

### ప్రమాదాలకు గురవుతున్న పాదచారులు, వాహన దారులు

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందుల పట్టణంలో రాత్రి వేళల్లో చీకటి మయముగా మారంది, పలు ప్రమాదాలకు గురవుతున్న పాదచారులు వాహన దారులు ఆవేదన వ్యక్తం చేస్తూ రాత్రిలు వీది దీపాలు వెలిగించే నాధుడే ఉన్నాడా,లేక ఇప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకునేనా-లేక చికటులేనా అని, మున్సిపల్ అధికారులపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేలూరు శ్రీనివాసులు మండి పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో శ్రీనివాస థియేటర్ నుండి గాంధీ సర్కిల్ వరకు, గాంధీ సర్కిల్ నుండి కొత్త ఆర్టీసీ బస్టాండ్ వరకు, పార్నపల్లి రోడ్డు సర్కిల్ నుండి, నల్లపురెడ్డి పల్లె వైఎస్ఆర్ సర్కిల్ వరకు, నల్లపురెడ్డి పల్లె వైఎస్ఆర్ సర్కిల్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు వీధిలైట్లు రాత్రిపూట వెలగకపోవడంతో వాహనదారులు, పాదా చారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పులివెందుల ను ఎంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఊరు చుట్టూ రింగ్ రోడ్లువేయించి వాటి మధ్యలో బటర్ఫ్లై లైట్లను వేయించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నంతకాలం వీధిలైట్లు ఎలుగుతూ ఉండేవి ప్రభుత్వాలు మారాక వీధిలైట్లు వెళ్లకుండా పోయాయి. గత ఐదు సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న వీధిలైట్లు వెలగపోవడం విడ్డూరంగా ఉండేది. ఎందుకు ఎలగలేదు అంటే పనులు జరుగుతున్నాయి అందుకే వెలగలే దని మునిసిపల్ అధికారులు ప్రజలను నాయకులను తప్పుదోవ పట్టించాలని ఆయన అన్నారు. కానీ ఇప్పటికీ వీధిలైట్లు వెలగకపోవ డం చాలా దారుణమని ఆయన అన్నారు. పార్నపల్లి రింగ్‌రోడ్డు నుండి రంగనాథ స్వామి దేవాలయం నల్లపురెడ్డి పల్లె రింగ్‌రోడ్డు వరకు తెల్లవారుజామున మహిళలు, వృద్ధులు వాకింగ్ చేస్తూ ఉంటారు. ఆ సమయంలో ఏదైనా ప్రమా దాలు కానీ దొంగతనాలు కానీ జరిగితే ఎవరు బాధ్యులని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి పోల్ మార్చిపోలు లైట్ వెలిగే విధంగా చూడాలని ఆయన కోరారు.

## వృద్ధులకు అన్నదానం

లింగాల మేజర్ న్యూస్ అలియాన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పాస్టర్ డేవిడ్ సోమవారం 100 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఇప్పట్ల వద్ద గల లీలావతి వృద్ధాశ్రమం, పులివెందుల పట్టణంలోని దివ్యాంగుల ఆశ్రమం, నిరాశ్రయ వసతిగృహం, లింగాల దీన



బంధు ఆశ్రమంలలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ నిస్వార్థ సేవలతోనే ఎనలేని కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని అన్నారు. మానవతా దృక్పథంతో సేవలు చేసినప్పుడే పుణ్యప్రాప్తి కలుగు తుందన్నారు. కార్యక్రమంలో ఆలయన్స్ ఫర్ పాస్టర్స్ డెవలప్మెంట్ అధ్య క్షులు ఆర్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్. ఉదయ్ కిరణ్, సెక్రటరీ దేవరాజ్, ట్రెజరర్. కృప రాజ్, నెంబర్ డేవిడ్ పాల్గొన్నారు.

# రైతులకు రావాల్సిన పావలా వడ్డీ నిధులను వెంటనే రైతుల ఖాతాలలోకి జమ చేయాలి

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ రైతులకు రావాల్సిన పావలా వడ్డీ నిధులను వెంటనే రైతుల ఖాతాలలోకి జమ చేయవలెనని శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాం కులు పది జిల్లాల పరిధిలో వున్నాయి. లక్షలాది మంది రైతులు బ్యాంకు ఖాతాదారులుగా వున్నారు, పంట రుణా లను కూడా తీసుకోవడం జరిగింది. రైతులు మొత్తం ఏడు శాతం వడ్డీ కడితే అందులో రాష్ట్ర ప్రభు త్వం 3శాతం (పావలా)వడ్డీని రైతులకు వెనక్కు ఇవ్వడం జరుగుతోంది. రుణాల రెన్యూవల్ సమయంలో రైతులు వడ్డీ కడితే ప్రభుత్వం తర్వాత పావలా వడ్డీ యెంత అవుతుందో అంత రైతుల ఖాతాలలోకి జమచేయడం జరుగుతోంది. రాష్ట్రంలో వున్న అన్ని బ్యాంకులు రైతులకు రావలసిన పావలా వడ్డీ నిధులను రైతుల ఖాతాలలోకి జమచేయడం జరి గింది. ఒక్క ఏపిజిబి బ్యాంక్ మాత్రం ఇంకా జమచేయలేదు. పంట రుణాలను రెన్యూవల్ చేసే ప్రక్రియ ప్రారంభమయింది. గత ఏడాది దుర్భిక్ష పరిస్తుతులతో రైతులు దెబ్బతిన్నారు. ప్రభు త్వం కూడా నిధులను మీకు అందించడం జరిగింది. మనవి చేయడమే మనగా రైతులకు రావా ల్సిన పావలావడ్డీ నిధులను వెంటనే రైతుల ఖాతాలలోకి జమచేయవలసిందిగా కోరు చున్నామని భూమి రెడ్డి రాం గోపాల్ రెడ్డి తెలిపారు.



# టిడిపి యువ నాయకుని మృతికి సంతాపం ప్రకటించిన నాయకులు

బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠం మండలం నరసన్న పల్లె గ్రామానికి చెందిన టిడిపి యువ నాయకులు సోమిరెడ్డిపల్లె గురుబ్రహ్మం అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల టిడిపి సీనియర్ నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి ఎల్లటూరు సాంబశివరెడ్డి, పూజా శివయ్య యాదవ్, బోల శ్రీను నాగిపోగు గంగయ్య లు గురుబ్రహ్మం మృతదేహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను ఎస్ కె నైన్ ఎండి జగన్ పరామర్శించి,మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని కుటుంబాన్ని పార్టీ అని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మండల విలేకరులు, వైయస్సార్సీపి నాయకులు జోగయ్య, ఎంఆర్పిఎస్ నాయకులు,స్థానిక ప్రజలు నివాళులర్పించారు.

# మట్టి నమూనాలు తప్పనిసరిగా చేయించుకోవాలి



కమలాపురం మేజర్ న్యూస్ కమలాపురం మండలంలోని జంబాపురం గ్రామంలో మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని పరిశీలించినట్లు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ. వి. నరసింహా రెడ్డి తెలిపారు.ఈ సంధర్భంగా ఎడిఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తమ పొలంలో భూసార పరీక్షలు చేయించుకోవాలి అని తెలిపారు. కమలా పురం మండలంకు 2025 –2026 సీజన్ కు గాను మండలం మొత్తానికి 990 మట్టి నమూనాలు,వల్లూరు మండలం కు 528,వీరపునాయునిపల్లె మండలంకు 924 మరియు ఎర్రగుంట్ల మండలం కు 858 మట్టి నామునాలను సేకరించాలి అని ఉన్నతాధికారులు లక్ష్యం ఇచ్చి ఉన్నారని తెలిపారు.రైతులు తమ పొలాల్లో మట్టి నమూనాలు (భూ సార పరీక్షలు) తప్పకుండా చేయిం చుకొని తమ పొలాల్లో పోషకాల పరిమాణం,ఉదజని సూచిక,లవణ సాంద్రత,సేంద్రియ కర్బనం మొదలగు పోషకాలు ఎంత పరిమాణంలో ఉన్నాయి అనే విషయాన్ని తెలుసుకో వచ్చును అన్నారు. పోషకాల పరిమాణం ను బట్టి సాగు చేసే పంటలకు సిపారస్ చేసిన మేరకే ఎరువులను వాడుకున్నట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించవచ్చును అన్నారు.రైతులు స్వచ్ఛందముగా వచ్చి ఆర్ యస్ కె సిబ్బందిని కలసి భూసార పరీక్షలు చేసు కుని పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకొని పంటలు సాగు చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పీ.దస్తగిరి గ్రామ వ్యవసాయసహాయకులు పాల గిరి మహేశ్వరరెడ్డి మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు

# నేషనల్ హైవే రోడ్లకు భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం

## డిప్యూటీ కలెక్టర్ శిరీష,ఆర్డీవో చంద్రమోహన్




బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ బ్రహ్మంగారిమఠం మండల పరిధిలోని నేషనల్ హైవే భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా అధికారులు రికార్డు పరిశీలన చేసి వారికి న్యాయం చేసే విధంగా చూడాలని సోమవారం తహసిల్దార్ కార్యాలయంలోని సిబ్బందితో కలిసి డిప్యూటీ కలెక్టర్ శిరీష,బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ కలసి అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలంలోని నేషనల్ హైవే పనుల్లో రైతులు అడ్డంకులు కల్పించకుండా వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహ రించకుండా రైతు కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చూడాలని మల్లేపల్లి,ముడమాల,రేకలకుంట,నంది పల్లె ప్రాంతాలలో కూడా హైవే పనులు జరుగుతున్నాయని రైతు సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని అధికారులు సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని ఆదేశాలు ఇచ్చారు అనంతరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ రైతుల సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని భూములు కోల్పోయిన ప్రతి రైతు కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూడాలని అధికారులకు సూచించారు ఈ మండలానికి నవోదయస్కూల్ మైదుకూరు శాసనసభ్యులు అనుమతి తెచ్చారని స్థలం పరిశీలనలో భాగంగా పలుగురోళ్లపల్లె పంచాయతీ లోని సర్వే నంబర్ 1938లో స్థలపరిశీలన చేయడం జరిగిందన్నారు అధికారులు ఆదేశాలతోనే నేషనల్ హైవేకు దగ్గర్లో ఉండాలని అధికారులు ప్రజాప్రతినిధులు ఆదేశాలన్నారు ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారిమఠం తాహసిల్దార్ దామోదర్ రెడ్డి డిప్యూటీ తాహసిల్దార్ జాన్సన్ రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ సాంబశివారెడ్డి మండల సర్వే దేవరాజ్ వీఆర్వోలు సర్వేలు తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీగా ఏపీ మోడల్ స్కూల్‌లో ప్రవేశ పరీక్ష

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్ఐ పెద్ద ఓబన్న

వల్లూరు,మేజర్ న్యూస్ మండల పరిధిలోని గంగయపల్లి ఏపీ మోడల్ స్కూల్లో సోమవారం జరిగిన ఆరవ తరగతి ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించారు పరీక్ష కేంద్రాన్ని వల్లూరు ఎస్ఐ పెద్దఓబన్న పరిశీలించారు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సురేష్ బాబుతో వివరాలు అడిగి తెలుసుకున్నారు, ప్రిన్సిపాల్ ఇచ్చిన సమాచారం మెరకు ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతి ప్రవేశానికి నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్‌కు 229 మంది ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నా రన్నారు అందులో 15 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు మొత్తం 214 మంది విద్యార్థులు ప్రవేశపరీక్షకు హాజరైనట్లు తెలిపారు ఈ ప్రవేశ పరీక్షలో మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఆరవ తరగతి ప్రవేశానికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు అందులో కులాల వారీగా వారికి కేటాయించిన రిజర్వేషన్ల ఆధారంగావిద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు..

# పేదలకు భూ పంపిణీ అమలు చేయాలని కలెక్టరేట్ వద్ద ధర్నా




కడప మేజర్ న్యూస్ గ్రామీణ పేదల వలసలు నివారిం చడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీ అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్ దాసరి వెంకటేష్ డిమాండ్ చేశారు సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన పేదల తో ధర్నా నిర్వహించారు. రాష్ట్రం విభజన ఏర్పడి 11 సంవత్సరాల అయినది అప్పటినుంచి పరిపాలించిన టిడిపి వైసిపి ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామీణ పేదలకు భూ పంపిణీ అమలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు వైసిపి టిడిపి బిజెపి రాజకీయ పలుకుబడి కలిగిన వారు ధనవంతులు ఇతర జిల్లాలకు చెందిన వారు పెద్ద ఎత్తున జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని దొంగ పట్టాలు పాస్బుక్కులు ఆన్లైన్లో బినామీ పేర్లతో లక్ష ఎకరాలు అనుభ విస్తున్నారన్నారు ఆ భూములను స్వాధీనం చేసుకోవటంలో జిల్లా రెవెన్యూ యంత్రాంగం స్థానిక రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసు కొని ఒక ఎకరం భూమి రద్దు పరచలేదన్నారు విద్యుత్ అధికారులు ప్రభుత్వ భూములలో పట్టాలు ఉన్నాయా లేవా చూడకుండా ఎక్కడ పడితే అక్కడ బోర్లకు విద్యుత్ కనెక్షన్లు ట్రాన్స్ఫారాలు పెద్ద ఎత్తున అమర్చినారు ఆ భూముల్లో విద్యుత్ కనెక్షన్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు పేదలు ఒక ఎకరం భూమి దున్నితే రెవెన్యూ యంత్రాంగం పోలీసులు వచ్చి ట్రాక్టర్లు జెసిబి లను సీజ్ చేయటం వేల రూపాయలు ఫైన్ వేసి కేసులు నమోదు చేస్తున్నారు భూ కబ్జాదాలకు మాత్రం చుట్టం చుట్టంగా మారిందన్నారు బద్వేల్ గోపవరం పోరుమామిళ్ల మైదుకూరు పట్టణాలలో ప్రభుత్వ భూములలో ఇల్లు నిర్మించుకొని నివాసం ఉన్నవారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు రాజ్యాంగంలో చెట్టు కింద నివాసం ఉన్నా ఓటు హక్కు ఇల్లు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఉన్నది రెవెన్యూ అధికారులు ఏళ్ల తరబడి నివాసం ఉన్న ఇళ్లకు పట్టాలి ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. పట్టాలు ఇవ్వకపోవడంతో పాటు జెసిబిలను తీసుకొచ్చి ఇల్లు కూలుస్తామని బెదిరించడం కేసులు నమోదు చేయటం జరుగుతున్నదని అన్నారు కేంద్ర గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలు అందరికీ 12 వారాల నుంచి డబ్బులు చెల్లించ కుండా బిజెపి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నదని అన్నారు చట్టంలో ప్రతి శనివారం డబ్బులు చెల్లించాలని ఉన్నది 15 రోజులు చెల్లించకపోతే వడ్డీతో సహా చెల్లించాలని కూడా చట్టంలో ఉన్నది కానీ చట్టాన్ని కూడా ఉల్లంఘిస్తూ ప్రభుత్వం నెలల తరబడి బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యంగా వేరుస్తుందన్నారు వల్లూరు సింహాద్రిపురం అట్లూరు మండలాలలో ఈ నెలలో ఉపాధి పనులు చేస్తూ పని ప్రదేశంలో కూలీలు చనిపోతే 50వేల రూపాయలు నష్టపరి హారం ఇస్తున్నారు దహన క్రియలకే సరిపడుతుంది అన్నారు ఆ కుటుంబాన్ని ఆదుకోవడంలో కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మూడు ఎకరాల ప్రభుత్వ భూమి ఉపా ధి హామీ పథకంలో ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు గతంలో సమ్మర్ అలవెన్స్ నూటికి 30% అమలు చేసేవారు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే సమ్మర్ అలవెన్సులు పనిముట్లకు మజ్జిగ నీళ్లకు అన్నిటికీ కోత విధించిందని అన్నారు ప్రతి కూలి రోజుకు 80 రూపాయలు నష్టపోయారన్నారు గ్రామీణ పేదల పట్ల చిత్తశుద్ధి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఏమాత్రం లేదన్నారు వలసలు నివారించాలంటే ఉపాధి హామీలో ఏడాదికే 200 రోజులు పన్నులు నేటి ధరలు కనుగొనగా 600 రూపాయలు వేతనం చేయాలని డిమాం డ్ చేశారు పై పై డిమాండ్లను పరిష్కరించాలని కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు వినతి పత్రం సమర్పించారు ధర్నాకు ముందుగా మహావీర్ సర్కిల్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు